# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 108 గుంటూరు, ఆదివారం 28- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-







## నకరికల్లు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.పి.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.
పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు.



**నకరికల్లు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుని సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా** చొరవ చూపాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా నకరికల్లు స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో అల్లర్లు జరగకుండా నివారించడానికి ప్రతీ గ్రామానికి ఒక్కొక్క పోలీసును కేటాయించామని తెలిపారు.రౌడీ షీటర్లు పద్ధతులు మార్చుకొని నడుచుకోవాలని,లేని యెడల వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సత్తెనపల్లి రూరల్ సీఐ పీ.కిరణ్, ఎస్సై కే.సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దండా నాగేంద్ర ఎక్కడ



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండల సీనియర్ యువ నాయకులు నిరంతరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసిన నాయకులు, మరియు మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కొరకు కష్టపడి గెలుపుకు కృషి చేసిన నాయకుడు దండా నాగేంద్ర ఎక్కడ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దండా అభిమానులు అంటున్నారు. వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆరోజు ఇసుక మాఫియా పై రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మాఫియాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆపాలంటూ అడ్డుకట్ట వేయాలంటూ పోరాటం చేసిన నాయకుడు దండ ఇసుక మాఫియాను అడ్డుకున్న వ్యక్తిగా దండ పేరు పొందారు. అలాంటి వ్యక్తిని తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానంలో కూర్చోబెట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు దండా నాగేంద్ర గత ప్రభుత్వంలో ఎన్నో కేసులు ఎదుర్కొని పెదకూరపాడు నియోజకవర్గంలో నే కాక జగన్ ప్రభుత్వంలో ఆనాటి రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను అడ్డుకున్నారు దండ నాగేంద్ర లాంటి నాయకుడికి వెంటనే తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పదవుల్లో ఉన్నత స్థానం కల్పించి గౌరవించవలసిందిగా పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు దండ అభిమానులు అంటున్నారు

## కాశిపాడు లో ప్రజల వద్దకు ప్రవీణ్







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం కాశిపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు100 గ్రామాలు కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 24వ రోజు గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే.త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేలా పని చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే.ప్రజల ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలు సంతృప్తిని వ్యక్తం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో ఎమ్మార్వో ధనలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి ఏ కుల ప్రసాద్ రావు, విద్యుత్ ఎఇ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే!



అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 8మందిని శనివారం కోర్టు నందు ప్రవేశపెట్టగా న్యాయమూర్తి అఖిల వారికి ఫైన్ విధించినట్లు సిఐ సుబ్బరాజు చెప్పారు. వారిలో ఇద్దరు కు ఫైన్ తో పాటు మూడు రోజులు పాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మొత్తం మీద 24,050 రూపాయలు ఫైన్ విధించినట్లు సీఐ పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.





సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం నందు పోతుగంటి నరసింహారావు గారు నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ షోరూంను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ సభలు నిర్వహించిన రెవిన్యూ అధికారులు.??



పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 27 రిపోర్టర్ సి.రాము : అనంతపురం జిల్లా , పెద్దవడుగూరు మండలంలోని రావులుడికి, కండ్లగూడూరు, పెనకల పాడు గ్రామాల నందు నాలుగో విడత రీ- సర్వే కార్యక్రమంలో భాగంగా రీ - సర్వే ప్రారంభమైనదని కావున ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామ సభ నిర్వహించడం జరిగింది.సర్వే పై రైతులకు అవగాహన కొరకు, అనుమానాలను నివృత్తి చేసుకొనుటకు, గ్రామాలలో రీ సర్వేపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టాదారులు అందరు వారి భూమి సర్వే చేయునపుడు వారి పాసు పుస్తకం, తగిన ఆధారాలు తీసుకొని సర్వే కి హాజరు కావలసినదిగా తెలియచేయడం జరిగినది.అనంతరం గ్రామం లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ జయమ్మ ,మండల సర్వేయర్ ప్రసాద్, గ్రామ రెవిన్యూ అధికారి, సర్వేయర్లు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సచివాలయాల వ్యవస్థపై సర్కార్ ఉక్కుపాదం.. ఇకపై నిరంతర పర్యవేక్షణ, డిప్యుటేషన్లు రద్దు!

గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది పనితీరుపై వస్తున్న ఫిర్యాదులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. సిబ్బంది ఎప్పుడు ఆఫీసుకు వస్తున్నారో, ఎప్పుడు బయటకు వెళ్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు అందాయి. ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి భేటీలో ముఖ్యమంత్రి ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందడం లేదన్న అంశంపై సీఎం సీరియస్ కావడంతో, యంత్రాంగం తక్షణమే దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది.సచివాలయ వ్యవస్థలో

3 లో



# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.





**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టం స్ఫూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులను వ్యతిరేకిస్తూ సీపీఎం చీరాల ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సీనియర్ సిటిజెన్స్ ఆఫీస్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం చీరాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎన్. బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధిని హక్కును ఎత్తేసి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంగా మార్చేప్రయత్నం చేస్తున్నారు అన్నారు. ఎక్కడన్నా పని ఉంటే ఉపాధి పథకం వర్తిస్తుంది. లేకుంటే లేదు అన్న విధంగా మార్చారు అన్నారు. ఉపాధిహామీ చట్టం అమలుకు ఇప్పటిదాకా కేంద్రం 90%, రాష్ట్రం 10% నిధులు ఇచ్చేవారు. ఇప్పుడు దానిని మార్పు చేస్తూ కేంద్రం 60% మాత్రమే కేటాయిస్తుంది. మిగిలినది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. ఇది పూర్తిగా నష్టదాయకం అన్నారు. ఇది అమల్లోకి వస్తే మన రాష్ట్రంలో 7వేల కోట్ల రూపాయల ఖర్చులో రాష్ట్రం రూ. 2,800 కోట్లు భరించాల్సి వస్తుంది. అవిధంగా రాష్ట్రాలపై భారం పడుతుంది. దీనివల్ల ఉపాధిహామీ పథకానికి కేంద్రం నిధుల్లో కోత విధించడం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడంలో భాగమే అన్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు ఇతర ఏ పనులు లేనప్పుడు ఎప్పుడైనా ఏడాదిలో 100 రోజుల పని పొందే పనిహక్కు గత 2005 చట్టంలో ఉంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దానిని కూడా మార్చి ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లో, తేదీలలో మాత్రమే చేయడానికి వీలుగా చట్టాన్ని మార్చారు. పని దినాలు 100 రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్నా దీనికి తగ్గ నిధులు పెంచే ప్రయత్నం లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా ఉన్న ఈ పథకం పేరును వికసిత భారత్ జి రాంజీ అనే పేరు వచ్చేలా మార్చి, మతంరంగు పులిమే ప్రయత్నం చేశారు. పనిచేసే చోట్ల ప్రమాదాలు జరిగినా, కనీస సౌకర్యాలు లేకున్నా, వేతనాలు ఆలస్యం అయినా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం తన భాధ్యత నుండి తప్పుకుంటున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకి ఇప్పటివరకు రక్షణగా ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసమే ఈ మార్పులు చేపట్టారని అన్నారు.

ఈ మార్పులను వెనక్కి తీసుకొని పాత పద్ధతుల్లోనే ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం తన నిధులతో నిర్వహించాలని, పని దినాలు 200కి పెంచాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాలకు పరిమితం అయిన ఈ చట్టాన్ని పట్టణాలకు కూడా వర్తింపచేయాలనీ కోరారు.

కార్యక్రమంలో గోసాల ఆశీర్వదం, చుండూరు వాసు, ఊటుకూరు వెంకటేశ్వర్లు బత్తుల శ్యామ్యూల్, దాసరిఇమ్మానియెల్, శీలం వెంకటేశ్వర్లు, సవనం శామ్యూల్, ఐ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం క్షమాపణ కోరిన వ్యక్తి.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 27 రిపోర్టర్ సి.రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీని చెడుగా చేసి తప్పుడు ప్రచారం సృష్టించాడు. ఈ సందర్భంగా ఆ వ్యక్తి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డి ని, తెలుగుదేశం పార్టీ ని చెడుగా ప్రచారం చేయాలని వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన కొంతమంది బలవంతం చేయడంతో మొన్న ఆ విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశానని అందు వలన నా తప్పు తెలుసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్షమాపణ కోరుతున్నట్లు బహిర్గతంగా తెలియజేశారు.



**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి రూరల్ మండలం గర్నెపూడి గ్రామం నందు నలబోతుల హనుమంతరావు గారు మరణించిన వార్త తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు

ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 11 కోట్లతో నూతన రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన-ఎమ్మెల్యే కొండయ్య



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** చీరాల నియోజకవర్గం నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) పథకం కింద రూ. 11 కోట్లు మంజూరు చేయించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య . గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మౌలిక వసతులు మరింత మెరుగుపరచాలనే సంకల్పంతో ఈ పనులకు శ్రీకారం చుట్టాం అని అన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయి.

చీరాల మండలం తోటవారిపాలెం, రామకృష్ణాపురం, దేవాంగపూరి గ్రామాల నందు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకం కింద 1.50 కోట్లతో నూతన రోడ్లు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ కొమ్మనబోయిన రజిని, తోటవారిపాలెం గ్రామ అధ్యక్షులు నాగరాజు, రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు బాబు, దేవాంగపురి గ్రామ అధ్యక్షులు లలిత మోహన్, సిద్ది బుజ్జేశ్వరరావు, బూదాటి నాగేశ్వరరావు, నాదెళ్ల కోటేశ్వరరావు, పూస హరిబాబు , గోపి , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, వివిధ హెూదాలో ఉన్న నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో చీరాల ఆర్డిఓ సమావేశం



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** చీరాల ఎమ్మార్వో ఆఫీసులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో చీరాల ఆర్టీవో చంద్ర శేఖర నాయుడు సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని కొత్త ఓట్లు నమోదు అయ్యాయి, ఎన్ని చనిపోయిన వారి ఓట్లు తొలగించారు కొత్తగా పోలింగ్ బూత్ ల ఏర్పాటు విషయమై,, అలాగే వారి వారి పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించి వారి పేర్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీనుండి కీర్తి ప్రసాద్, సిపిఎం పార్టీ నుండి ఎన్ బాబురావు, భారతీయ జనతా పార్టీ నుండీ పింజల భరణి రావు, బీఎస్పీ పార్టీ నుండి భగత్ సింగ్, మరియు ఎమ్మార్వో, ఆర్డీవో సిబ్బంది పాల్గొన్నారు

# పెదకూరపాడు ప్రజలకు కొమ్మాలపాటి మీద ప్రేమ తగ్గలా





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామంలో పటాన్ మూసా ఖాన్ కుమార్తె వివాహం సందర్భంగా వెళ్లి నూతన వధూవరులకు తన ఆశీర్వాదాలు అందజేశారు కొమ్మాలపాటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మాజీ మండల అధ్యక్షుడు రమేష్, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ గోపాలరావు, మద్దినేని సత్యనారాయణ, అంద్రా ప్రసాద్, పమిడాల వెంకట్రావు, మిలిటరీ మౌలాలి, పలనాడు జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్ , పెదకూరపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మస్తాన్ షరీఫ్, ఇంతియాజ్ ఖాన్, మల్లాట్ రఫీ, దిలీప్, షబ్బీర్ ఇంకా ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ పెరిగిన టమాట ధరలు

అనంతపురం జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో వారం రోజులుగా కిలో గరిష్ఠ ధర రూ. 40కిపైనే పలుకుతోంది. శుక్రవారం గరిష్ఠ ధర రూ. 46కు చేరింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం మంచి ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది.



# తాడిపత్రిలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న జేసీ

**క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 27** తాడిపత్రిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు టీడీపీ నేత, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సిద్ధమవుతున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే న్యూఇయర్ వేడుకలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. ఈ వేడుకలకు సినీ నటి మాధవీలతను ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు.అనంతపురం కలెక్టరేట్ సమీపంలో మీడియాతో మాట్లాడిన జేసీ ప్రభాకర్‌రెడ్డి పెన్నానది ఒడ్డున ఉన్న పార్కును వేడుకల వేదికగా ఎంపిక చేసినట్లు చెప్పారు. గతేడాది ఇదే పార్కులో జరిగిన న్యూఇయర్ వేడుకలపై మాధవీలత చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారాన్ని రేపిన సంగతి తెలిసిందే. అయితే ఆ అంశంలో ఇరువర్గాల మధ్య రాజీ కుదిరిందని, అందుకే ఈసారి ఆమెను ఆహ్వానించాలని నిర్ణయించామని జేసీ తెలిపారు. అయితే రావడం పూర్తిగా ఆమె ఇష్టమేనని అన్నారు.న్యూఇయర్ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఆస్వాదించేలా ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు చైర్మన్ వివరించారు. డిసెంబర్ 29న చిన్నపిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, కుటుంబ సమేతంగా హాజరవ్వొచ్చని తెలిపారు. 30న యువతను ఆకట్టుకునే కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 31న పెద్దల కోసం ప్రత్యేకంగా వేడుకలు ఉంటాయని వెల్లడించారు. 29, 30 తేదీల్లో అన్ని వయసుల వారు హాజరయ్యేలా అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.వేడుకల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తామని జేసీ తెలిపారు. ప్రజలు సహకరించి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జాతీయ ఉత్తమ రైతు అవార్డు శేషారావుకు అందజేత



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : జాతీయస్థాయిలో ఉత్తమ ప్రకృతి రైతు అవార్డును కేంద్ర ప్రభుత్వ విభాగం ఆర్ సి ఓ ఎన్ ఎఫ్ పెదకూరపాడు గ్రామానికి చెందిన దర్శి శేషారావుకు అందించారు. శనివారం గుంటూరులో జాతీయస్థాయి సెమినారు ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించారు. ఆ సెమినార్ లో జాతీయ ఉత్తమ రైతు అవార్డును శేషారావుకు అందించారు. ఆర్ సి ఓ ఎన్ ఎఫ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ సింగ్ రాజ్ పుట్, ఆ సంస్థ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టరు వి ప్రవీణ్ కుమార్, ఆర్ వై ఎస్ ఎస్ మార్కెటింగ్ మేనేజర్ విజయ్, కోఆర్డినేటర్ మల్లేశ్వరి, పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతా అక్రమం

క్రైమ్ కౌంటర్ న్యూస్, ఒంగోలు, డిసెంబరు 27 : ఒంగోలు కేంద్రంగా నడుస్తున్న 'ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులు, క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ (కోల్ సొసైటీ)'పై హైకోర్టులో పిటి షన్ దాఖలైంది. సంఘ పాలకవర్గ ఎన్నిక, నిర్వహణ, భవన నిర్మాణాలు, అందుకు బ్యాంకు రుణాలు పొందడంలో అన్నీ అక్రమాలు చోటుచేసుకున్నాయని పిటిషన్‌దారులు పేర్కొన్నారు. చర్యలు తీసుకోవాల్సిన సహకారశాఖ అధికారులు వారికే సంపూర్ణంగా సహకరించారని ఆరోపించారు. మొత్తం వ్యవహారంపై సమగ్ర పరిశీలన చేసి బాధ్యులపై చర్యలకు ఆదేశించా లని నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడుకు చెందిన షేక్ ఖాజావలి, తాళ్లూరి కృష్ణారావు హైకో ర్టును కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దీనిపై జస్టిస్ బీఎస్.భానుమతి సోమవారం విచారించనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం, సహకారశాఖ కమిషనర్, కలెక్టర్, సహకారశాఖ అధికారి, జిల్లా సహకార ఆడిట్ అధికారి, డివిజనల్ సహకారాధికారి, ప్రస్తుతం కోల్‌సొసైటీ పాలక మండలితోపాటు గతంలో ఇక్కడ సహకారశాఖలో కీలక బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కావలి డివిజనల్ సహకార అధికారిగా పనిచేస్తున్న పోలిశెట్టి రాజశేఖర్‌ని వ్యక్తిగతంగా కూడా ప్రతివాదులుగా చేర్చారు. సమగ్ర పరిశీలన చేసి బాధ్యులపై చర్యలకు ఆదేశించాలని నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడుకు చెందిన షేక్ ఖాజావలి, తాళ్లూరి కృష్ణారావు హైకోర్టును కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దీనిపై జస్టిస్ బీఎస్.భానుమతి సోమవారం విచారించనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం, సహకారశాఖ కమిషనర్, కలెక్టర్, సహకారశాఖ అధికారి, జిల్లా సహకార ఆడిట్ అధికారి, డివిజనల్ సహకారాధికారి, ప్రస్తుతం కోల్‌సొసైటీ పాలక మండలితోపాటు గతంలో ఇక్కడ సహకారశాఖలో కీలక బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కావలి డివిజనల్ సహకార అధికారిగా పనిచేస్తున్న పోలిశెట్టి రాజశేఖర్‌ని వ్యక్తిగతంగా కూడా ప్రతివాదులుగా చేర్చారు.

సహకరించిన సహకార అధికారులు

కోల్‌సొసైటీ పొగాకు ఉత్పత్తిదారుల వ్యవసాయ, మార్కెటింగ్ అవసరాలు తీర్చడం ప్రధాన ఉద్దేశంతో ఏర్పాటైందని పిటిషన్‌దారులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. సహకార చట్టం ప్రకారం పాలకవర్గం ఎన్నికకు నోటిఫికేషన్ జారీ, సహకారశాఖ ద్వారా ఎన్నికల అధికారి నియామకం, సభ్యులందరికి తెలియజేయడంతోపాటు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే అందుకు విరుద్ధంగా అక్రమంగా 2018 డిసెంబరు 12న కమిటీ ఎన్నిక జరిగిందని పేర్కొన్నారు. ఆ సమయంలో బాధ్యత కలిగిన సహకారశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోని కారణంగా ఐదేళ్ల తర్వాత తిరిగి 2023 డిసెంబరులో మరోసారి అలాగే అక్రమంగా ఎన్నికల నిర్వహించుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

సంస్థ ప్రాంగణంలో కమర్షియల్ కాంప్లెక్స్

జిల్లా సహకార అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా అక్రమంగా ఎన్నికైన పాలకమండలి 2020లో సంస్థ ప్రాంగణంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిందన్నారు. ఇందుకోసం బ్యాంకుల్లో ఉన్న రూ.2.15కోట్ల సొసైటీ డిపాజిట్లను ముందుగానే ఉపసంహరించుకొని వాడటంతోపాటు బ్యాంకుల నుంచి కోట్ల రూపాయల రుణాలు తెచ్చారన్నారు. ఈ వ్యవహారం అప్పుడు చైర్మన్‌గా నియమితులైన తాటిపర్తి సుబ్బారెడ్డి వ్యక్తిగత ప్రయోజనాల కోసం సాగించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. భవన నిర్మాణాలు, రుణాలు తీసుకోవడం, డిపాజిట్ల ఉపసంహరణ, సహకార చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఉందని కోర్టుకు వారు వివరించారు. ఈ సంస్థ ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, అలా ఎన్నికైన పాలకవర్గం సాగించిన కార్యకలాపాలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని ఆడిట్ చేసిన అధికారులు, ఇన్‌స్పెక్టర్లు తమ నివేదికల్లో పేర్కొన్నా నాటి బాధ్యతగల సహకారశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా పాలకవర్గానికి సహకరించారని ఆరోపించారు. ఆ సమయంలో పోలిశెట్టి రాజశేఖర్ (ప్రస్తుతం కావలి డీసీఎల్‌వోగా పనిచేస్తున్నారు) ఒంగోలులో జిల్లా సహకార ఆడిట్ అధికారిగా.. అదేసమయంలో జిల్లా సహకార అధికారిగా, ఒంగోలు డివిజనల్ సహకారాధికారి ఇన్‌చార్జిగా మొత్తం మూడు బాధ్యతల్లో ఉన్నారని ఆయన కూడా ఈ అక్రమ వ్యవహారాలకు బాధ్యుడని పిటిషన్‌దారులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం వ్యవహారాన్ని విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు, ఆ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించగా సోమవారం జస్టిస్ బీఎస్ భానుమతి బెంచ్‌పై విచారణ జరగనుంది.

# నవ్యాంధ్రప్రదేశ్ చాత్తాధ శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో వినుకొండ చేత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది





క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: వినుకొండ ఎన్ఎస్పి కాలనీ సాయిబాబా గుడి ఆవరణలో నవ్యాంధ్రప్రదేశ్ చాత్తాధ శ్రీ వైష్ణవ సంఘం ప్రధాన సలహాదారు విప్పర్ల ప్రసన్నాంజనేయులు అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది , ఈ కార్యక్రమమునకు చేత్తాద శ్రీవైష్ణవ సామాజిక వర్గానికి సంబంధించిన దాదాపు 130 మంది బంధువులు హాజరై ఉమ్మడిగా నిర్ణయించుకోవడం జరిగింది , ఈ సమావేశం ఉద్దేశించి రాష్ట్ర నాయకులు విప్పర్ల ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ మనం ఏకత్వంతో ఏక నినాదంతో మన ఈ కూటమి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసుకోని తద్వారా సామాజిక అభివృద్ధి జరుపుకోవాలని అవసరం ఎంతైనా ఉంది అన్నారు , త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అందరిని చైతన్యపరచి ఒక పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం మనపై చూసేలా సభ సక్సెస్ చేసుకోవాలని సూచించారు, నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు శ్రీ పెరంబుదూరి రామ పరమేశ్వరరావు మాట్లాడుతూ బంధువులు అందరూ నాపై విశ్వాసంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదములు అని అన్నారు, నాపై ఉంచిన విశ్వాసాన్ని కార్యరూపంలో నిరూపించుకుంటానని త్వరలోనే నియోజకవర్గ పర్యటన ద్వారా మనలోనీ పేదలకు అర్హతమేరకు బీసీ రుణాలు మంజూరు చేయించుటకు నేను నాతో ఉన్న కార్యవర్గం ద్వారా మంజూరు చేయించటానికి కృషి చేస్తాను అన్నారు ,ప్రధాన కార్యదర్శి తిరువయపాటి విజయ మాట్లాడుతూ నియోజకవర్గంలో బంధువులందరికీ ఏకం చేసి తద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని సూచించారు , ఆర్థిక కార్యదర్శి కందాల సింహాచలం మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఆర్థిక కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతూ బంధువులందరూ ఆర్థికంగా స్థిరపడేందుకు నా వంతు కృషి చేస్తాను అన్నారు , ఈ కార్యక్రమానికి విచ్చేసిన విప్పర్ల ప్రసన్నాంజనేయ కి శారవాతో సన్మానించారు, అదేవిధంగా వినుకొండ నియోజకవర్గ చేతాధ శ్రీ వైష్ణవ అధ్యక్షులు శ్రీ పెరంబుదూరి రామ పరమేశ్వర రావు ని శార్వాతో సన్మానించారు. అదేవిధంగా నూతన కార్యవర్గ సభ్యులను కూడా శార్వాతో సన్మానించారు . నూతన కార్యవర్గం, అధ్యక్షుడు శ్రీపెరంబుదూరి రామ పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరువాయిపాటి విజయ్ , ఆర్థిక కార్యదర్శి కందాల సింహాచలం, ఉపాధ్యక్షులు తిరుక్కోళ్లూరి లక్ష్మీనరసయ్య ,,తిరువాయపాటి శ్రీనివాసరావు , తిరుమలపాటి చిన్న శేషమునుసూరి , సహాయ కార్యదర్శిలు తలయాకుల శ్రీనివాసరావు ,గరికపాటి ఆల్వారయ్య, శేషగిరి చిన్న వెంకటేశ్వర్లు, తలియా కుల రంగ శేషాద్రి, శేషగిరి పెద్ద ఆంజనేయులు , తిన్నలూరి పెద్ద పిచ్చయ్య , తిరువాయిపాటి వెంకట నరసయ్య, ఎలకర శ్రీనివాసరావు కందాల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేతాధ శ్రీ వైష్ణవులు అందరూ పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి.

## జీవీ తో కలిసి నాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్న స్నేహితులు.

## హైస్కూల్ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే యరపతినేని అభినందించిన చీఫ్ విప్ జీవి







క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: జూలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు చేసిన కృషి అభినందనీయమని హై స్కూల్ పూర్వ విద్యార్థి, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కొనియాడారు. గురజాల నియోజకవర్గంలోని జూలకల్లు హై స్కూల్ 1977-78 మధ్య విద్యనభ్యసించిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. హై స్కూల్ పూర్వ విద్యార్థిగా, ప్రభుత్వ చీఫ్ విప్ హోదాలో జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 47 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు, తాము చదువుకున్న రోజులను అలనాటి జ్ఞాపకాలను అందరూ కలిసి నెమర వేసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ జూలకల్లు హై స్కూల్ కి రాగానే తాను చదువుకున్న రోజులు, స్నేహితులతో కలిసి తిరిగిన జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయన్నారు. 47 సంవత్సరాల క్రితం గుత్తికొండ నుండి నడిచి వచ్చి జూలకల్లు హై స్కూల్లో విద్యను అభ్యసించామని తెలిపారు. నాటి స్నేహితుల ఆప్యాయతలు, ఉపాధ్యాయులు చూపిన ప్రేమ అభిమానాలు మరువలేనివన్నారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయిలో నిలబెట్టిన స్కూలు అని గుర్తు చేశారు. అలాంటి జూలకల్లు హైస్కూలు అభివృద్ధికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు చేసిన కృషి మరువలేనిదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వ హయాబ్లో సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి స్కూలు అభివృద్ధికి ఎమ్మెల్యే ఎరపతినేని చూపిన చొరవ పూర్వ విద్యార్థులైన మేమందరం గుర్తుపెట్టుకుంటామన్నారు. హై స్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థిగా తన సహాయ సహకారం అందించానని, స్కూలు అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలు అనుగుణంగా పల్నాడు అభివృద్ధికి మేమంతా కృషి చేస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాల్లో కక్షలు, కారకన్యలు, ఘర్షణ లాంటి దుష్ట చర్యలకు చెక్కుపెట్టి గ్రామాల అభివృద్ధి దేయంగా సీఎం చంద్రబాబు నాయుడు బాటలు వేస్తున్నారని, రైతు అభివృద్ధికి అనేక సంక్షేమం పథకాలు అమలు చేస్తూ రాయితీలు కల్పిస్తూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యతనిస్తూ రైతు ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రమశిక్షణను పెంచేందుకు అధికారులు భారీ ప్రక్షాళన చేపట్టారు. ముఖ్యంగా ఇతర శాఖలకు వెళ్లిన సిబ్బంది డిప్యుటేషన్లను తక్షణమే రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయ సిబ్బంది ఎవరూ ఇతర పనులపై కాకుండా, కేటాయించిన గ్రామ లేదా వార్డు కార్యాలయాల్లోనే విధులకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు అందుబాటులో ఉండకపోవడాన్ని ఉపేక్షించేది లేదని ఉన్నతాధికారులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.హాజరు నమోదు ప్రక్రియలో కూడా కీలక మార్పులు తీసుకొచ్చారు. ఇకపై సిబ్బంది ప్రతిరోజూ కార్యాలయానికి హాజరై బయోమెట్రిక్ లేదా యాప్ ద్వారా అటెండెన్స్ వేయడం తప్పనిసరి చేశారు. ఏదైనా క్షేత్రస్థాయి పని నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే, సంబంధిత పై అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. కేవలం అనుమతి పొందిన తర్వాతే బయటకు వెళ్లాలని, ఎక్కడికైతే వెళ్తున్నారో ఆ ప్రాంతం నుంచే జియో ట్యాగింగ్ యాప్ ద్వారా తన హాజరును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుందని నిబంధనలు విధిస్తున్నారు. వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ స్థాయిల్లో పర్యవేక్షక అధికారులను ప్రభుత్వం నియమించింది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తుల పరిష్కారం, కార్యాలయ వేళలను పాటించడం వంటి అంశాలను ఈ అధికారులు నిరంతరం పరిశీలిస్తారు. ఈ కొత్త నిబంధనల ద్వారా సచివాలయ వ్యవస్థ మళ్లీ గాడిలో పడుతుందని, ప్రజలకు మెరుగైన సేవలందుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# సినిమా



## 'అందుకే పెళ్లి చేసుకోలేదు'..

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన సినిమా ది రాజా సాబ్. మారుతి తెరకెక్కించిన ఈ కామెడీ హారర్ థ్రిల్లర్ లో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు గా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ తో పాటు చాలా మంది స్టార్స్ ఈ మూవీలో భాగమయ్యారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి 9వ తేదీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (డిసెంబర్ 27) హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో ప్రభాస్ తో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకకు హాజరైంది. అలాగే ప్రభాస్ అభిమానులు కూడా భారీగా తరలివచ్చారు. కాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో భాగంగా యాంకర్ సుమ ప్రభాస్ ను కొన్ని ప్రశ్నలు అడిగారు ఇదే క్రమంలో కొంతమంది అభిమానులు ప్రభాస్ ను పెళ్లి చేసుకోవాలంటే ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అంటూ ఒక ప్ల కార్డు పట్టుకుని కనిపించారు. దీనిని చూసిన సుమ వెంటనే ప్రభాస్ దగ్గరకు వెళ్లింది. ' మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలంటే ఏదైనా ఒక క్వాలిటీ చెప్పండి' అని ప్రభాస్ ను అడిగింది. దీనికి ప్రభాస్ ' ఆ క్వాలిటీ ఏదో తెలియకనే ఇన్ని రోజులు పెళ్లి చేసుకోకుండా ఉన్నాను' అంటూసమాధానం ఇచ్చారు. దీంతో సుమతో పాటు అతిథులు, ఆడియెన్స్ నవ్వుల్లో మునిగిపోయారు. ప్రస్తుతం పెళ్లి గురించి ప్రభాస్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





## ఈ పండ్లతో ఎన్నో అద్భుతాలు..

ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యం. ముఖ్యంగా ప్రకృతి ప్రసాదించిన పండ్లలో మన శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే ఏ పండు తింటే ఏ రకమైన పోషకం అందుతుందో చాలామందికి తెలియదు. అందుకే మీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషక పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

పాషన్ ఫ్రూట్ (కృష్ణ ఫలం)

సాధారణంగా ప్రోటీన్ అనగానే మనకు మాంసం లేదా పప్పులు గుర్తుకొస్తాయి. కానీ ప్యాషన్ ఫ్రూట్‌లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర కణాల మరమ్మత్తుకు, కండరాల పెరుగుదలకు తోడ్పడుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే మెగ్నీషియం ఎముకల బలానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో మేలు చేస్తుంది.

పనస పండు

పనస పండులో పొటాషియం నిల్వలు అధికం. ఇది రక్తపోటును నియంత్రించడమే కాకుండా కండరాల కదలికలను మెరుగుపరుస్తూ గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

బేరి పండు

ఎముకలు, దంతాలు దృఢంగా ఉండాలంటే కాల్షియం అవసరం. బేరి పండ్లలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.

చెర్రీస్‌జి

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆక్సీకరణ ఒత్తిడి సర్వసాధారణం. చెర్రీస్‌లో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషతుల్యాలను తొలగించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

అరటిపండు

అరటిపండును ఒక సంపూర్ణ ఆహారంగా పరిగణించవచ్చు. ఇందులో సోడియం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. రోజంతా ఉత్సాహంగా ఉండాలన్నా, శరీరంలో నీటి శాతం సమతుల్యంగా ఉండాలన్నా ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం ఉత్తమం.

మందులు మింగడం కంటే ఇలాంటి పోషకాలు నిండిన పండ్లను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. మీ అవసరానికి తగ్గట్టుగా సరైన పండును ఎంచుకోండి, ఆరోగ్యంగా ఉండండి..



## చక్కెరకు బదులు బెల్లం వాడుతున్నారా?

చక్కెర రహిత జీవితం కోసం మీరు బెల్లం ముక్కనో లేదా తేనె చెంచానో వాడుతున్నారా? అయితే ఈ వార్త మీకోసమే! సోషల్ మీడియాలో 'లివర్ డాక్' గా పేరుగాంచిన డాక్టర్ సిరియాక్ అబ్బీ ఫిలిప్స్ ఈ సహజ తీపి పదార్థాల వెనుక ఉన్న అసలు నిజాన్ని బయటపెట్టారు. ఇవి కేవలం తెల్ల చక్కెరపై ఉన్న 'నేచురల్' అనే కొత్త ముసుగు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వీటి వినియోగంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు భారతీయ పోషకాహార మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయో వివరంగా తెలుసుకోండి.

చాలామంది వెల్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్లు బెల్లం లేదా తేనెను తెల్ల చక్కెర కంటే మెరుగైనవిగా (6/10 రేటింగ్) ప్రచారం చేస్తుంటారు. కానీ, డాక్టర్ అబ్బీ ఫిలిప్స్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, వీటికి 2/10 లేదా 3/10 రేటింగ్ మాత్రమే ఇవ్వాలి. విశ్లేషణలోని ముఖ్యాంశాలు:

పోషకాలు నామమాత్రమే: బ్రౌన్ షుగర్‌లో కాల్షియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయని అంటారు. కానీ, అవి చాలా తక్కువ మోతాదులో ఉంటాయి. ఉదాహరణకు, మన శరీరానికి కావాల్సిన రోజువారీ ఐరన్‌లో కేవలం 1 శాతం పొందాలంటే 5 చెంచాల బ్రౌన్ షుగర్ తినాలి. ఆ కొద్దిపాటి ఖనిజం కోసం అంత చక్కెర తింటే శరీరానికి జరిగే నష్టమే ఎక్కువ.

లివర్, పాంక్రియాస్: మీ లోపలి అవయవాలకు గ్లూకోజ్ ఎక్కడి నుంచి వస్తుందనే దానితో సంబంధం లేదు. తేనె లేదా బెల్లం తిన్నా అవి రక్తంలో ఇన్సులిన్‌ను పెంచుతాయి. ఇవి కూడా గ్లూకోజ్ మరియు ఫ్రక్టోజ్‌ల మిశ్రమమే.

స్టీవియాపై హెచ్చరిక: షుగర్ ఫ్రీ ప్లాంట్ అయిన 'స్టీవియా' గురించి కూడా డాక్టర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2023 మార్గదర్శకాల ప్రకారం, బరువు తగ్గడానికి స్టీవియా వంటి నాన్-షుగర్ స్వీటెనర్లను వాడకూడదని సూచించారు. ఇది బీపీ మరియు డయాబెటిస్ మందులతో రియాక్ట్ అయ్యే ప్రమాదం ఉంది.

రోజుకు ఎంత చక్కెర తీసుకోవచ్చు? ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర సంస్థల ప్రకారం:

పురుషులు: రోజుకు గరిష్టంగా 36 గ్రాములు (9 చెంచాలు).

స్త్రీలు: రోజుకు గరిష్టంగా 25 గ్రాములు (6 చెంచాలు). ఇందులో మీరు తినే తెల్ల చక్కెర, బెల్లం, తేనె అన్నీ కలిపి లెక్కించాల్సి ఉంటుంది.

గమనిక: ఈ సమాచారం కేవలం సామాన్య అవగాహన కోసం మాత్రమే అందించబడింది. దీనిని వృత్తిపరమైన వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు. ముఖ్యంగా డయాబెటిస్ (మధుమేహం) లేదా కాలేయ సమస్యలు ఉన్నవారు తీపి పదార్థాల వాడకం విషయంలో తమ వ్యక్తిగత వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవడం శ్రేయస్కరం.

## కోహ్లీనే దాటేశారు..

ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో విజయ్ హజారే ట్రోఫీ మంటలు పుట్టిస్తోంది. టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 208 పరుగులు (131, 77) చేసి ఫామ్‌లోకి వచ్చినప్పటికీ, ఐదుగురు కుర్రాళ్లు మాత్రం ఆయన కంటే వేగంగా పరుగుల వరద పారిస్తున్నారు. కోహ్లీ రికార్డులను కూడా దాటేసి, పరుగుల వేటలో అగ్రస్థానంలో దూసుకుపోతున్న ఆ పంచ పాండవులు ఎవరో చూద్దాం.

1. దేవదత్ పడిక్కల్ (కర్ణాటక): కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ ప్రస్తుతం బీస్ట్ మోడ్?లో ఉన్నాడు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ రెండు సెంచరీలు బాదిన పడిక్కల్, ఏకంగా 271 పరుగులతో టేబుల్ టాప్‌లో ఉన్నాడు. ఇతని సగటు 135.50 కాగా, స్ట్రైక్ రేట్ 106గా ఉంది. 22 ఫోర్లు, 10 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు.

2. ధ్రువ్ షోరే (విదర్భ): విదర్భ బ్యాటర్ ధ్రువ్ షోరే రన్ మిషన్?లా మారిపోయాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రెండు సెంచరీలు బాది 245 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇతని సగటు 245 కావడం విశేషం (ఒక ఇన్నింగ్స్‌లో నాటౌట్). 27 ఫోర్లు, 6 సిక్సర్లతో షోరే విదర్భకు వెన్నెముకలా నిలుస్తున్నాడు.

3. సమర్ గజ్జర్ (సౌరాష్ట్ర): సౌరాష్ట్రకు చెందిన సమర్ గజ్జర్ రెండు మ్యాచ్‌ల్లో 215 పరుగులు చేసి మూడో స్థానంలో ఉన్నాడు. ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాదిన ఇతని బెస్ట్ స్కోరు 132 (నాటౌట్). నిలకడగా ఆడుతూ సౌరాష్ట్ర విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

4. ఆర్యన్ జుయల్ (ఉత్తరప్రదేశ్): యూపీ వికెట్ కీపర్ బ్యాటర్ ఆర్యన్ జుయల్ తన బ్యాటింగ్ పవర్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో 214 పరుగులు జోడించి నాలుగో స్థానంలో నిలిచాడు. ఇతను కూడా ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాదాడు. 16 ఫోర్లు, 9 సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు.

5. స్వస్తిక్ పీపీ సమల్ (ఒడిశా): ఒడిశా బ్యాటర్ స్వస్తిక్ సమల్ తొలి మ్యాచ్‌లోనే డబుల్ సెంచరీ బాది రికార్డు సృష్టించాడు. రెండో మ్యాచ్‌లో డకౌట్ అయినప్పటికీ, తొలి మ్యాచ్ పరుగుల పుణ్యమా అని 212 పరుగులతో ఐదో స్థానంలో ఉన్నాడు.

ఏది ఏమైనా కోహ్లీ 208 పరుగుల మార్కును ఈ ఐదుగురు యువ ఆటగాళ్లు అధిగమించడం విశేషం.



## స్కూల్‌కి వెళ్లే వయసులో సెంచరీల మీద సెంచరీలు..

ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఎక్కడ చూసినా ఒకే పేరు మారుమోగుతోంది.. ఆ పేరే వైభవ్ సూర్యవంశీ. కేవలం 14 ఏళ్ల వయసులోనే దిగ్గజాలను తలదన్నేలా రికార్డులను తిరగరాస్తున్న ఈ బీహార్ కుర్రాడు, టీమ్ ఇండియాకు దొరికిన ఒక అద్భుతమైన వజ్రం. 2025 సీజన్‌లో దేశవాళీ క్రికెట్ నుంచి ఐపీఎల్ వరకు ఈ లిటిల్ మాస్టర్ సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. అయితే, ఇంత చిన్న వయసులో అతనిపై పెడుతున్న అంచనాలు, ఒత్తిడి అతని కెరీర్‌కు మేలు చేస్తాయా? లేక శాపంగా మారుతాయా? అనే చర్చ ఇప్పుడు మొదలైంది.

వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన చూస్తుంటే ఒక తరం నుంచి మరో తరానికి అరుదుగా వచ్చే ఆటగాడనిపిస్తుంది. ఈ ఏడాది అతను సాధించిన విజయాలు అమోఘం.

విజయ్ హజారే ట్రోఫీ (2025): అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 84 బంతుల్లోనే 190 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరిచాడు. కేవలం 36 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు.

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ: మహారాష్ట్రపై 108 పరుగులు (61 బంతుల్లో) చేసి, ఈ టోర్నీలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు.

అండర్-19 ఆసియా కప్: ఈ టోర్నీలో యూఏఈపై 171 పరుగులు బాదడమే కాకుండా, మొత్తం 261 పరుగులతో భారత్‌కు వెన్నెముకగా నిలిచాడు.

ఐపీఎల్ 2025: రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ గుజరాత్ టైటాన్స్‌పై 101 (38 బంతుల్లో) పరుగులు చేసి, ఐపీఎల్‌లో సెంచరీ బాదిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచాడు.

అతి పిన్న వయసులోనే మిలియనీర్

2025 ఐపీఎల్ మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఈ కుర్రాడిని రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే కాంట్రాక్ట్ పొందిన అత్యంత పిన్న వయస్కుడు వైభవే. రాహుల్ ద్రవిడ్ వంటి దిగ్గజాల పర్యవేక్షణలో మెరుగుపడుతున్న ఈ కుర్రాడు, తన తొలి మ్యాచ్‌లోనే మొదటి బంతికే సిక్స్ కొట్టి తన ఫియర్ లెస్ ఆటతీరును ప్రపంచానికి చాటాడు.

అంచనాల ఒత్తిడి భయం

ప్రతి మ్యాచ్‌లోనూ సెంచరీ బాదుతున్నాడంటే, వైభవ్‌పై అభిమానులకు, మీడియాకు అంచనాలు పెరిగిపోవడం సహజం. సచిన్ టెండూల్కర్, ఇషాన్ కిషన్ వంటి స్టార్లతో పోలికలు ఇప్పటికే మొదలయ్యాయి. అయితే, కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇంతటి భారీ అంచనాలను మోయడం కత్తి మీద సాము వంటిదే. ఒకవేళ కొన్ని మ్యాచుల్లో విఫలమైతే వచ్చే విమర్శలు ఆ పసి హృదయాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. మాజీ క్రికెటర్లు సైతం.. "అతనిపై ఒత్తిడి తగ్గించండి, అతని ఆటను అతన్ని ఆడనివ్వండి" అని సూచిస్తున్నారు. సచిన్ తర్వాత ఆ స్థాయి టాలెంట్ ఉన్న ఆటగాడిగా వైభవ్‌ను అభివర్ణిస్తున్నా, అతనికి తగినంత సమయం, స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jaganannna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com